# 5

# నేటి విధేయత: పాత నిబంధనా లేక క్రొత్త నిబంధనా?

క్రొత్త నిబంధన దేవుని ఆరాధన, పాతనిబంధననుండి తేటగా విభాగించింది. మనము మోషే వైపు చూచినట్టయితే, ఆయన యేసు వైపు మనలను చూపుతాడు (ద్వితీయోపదేశకాండము 18:18; యోహాను 5:46; అపొస్తలుల కార్యములు 3:22, 23). యేసు క్రైస్తవుల విశ్వాసమునకు కర్తయైయున్నాడు (హెబ్రీయులకు 2:10; 12:2). రెండు నిబంధనల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించుట ఎలా ఆరాధించాలో నేర్చుకొనుటకు, పాత నిబంధనకు *ఎందుకు* క్రైస్తవుల చూడకూడదో తేలికగా అర్థమయ్యేటట్లు చేయగలదు. ధర్మశాస్త్రములోని ఒక భాగం బంధించినట్టయితే, అప్పుడు అందరము బంధింపబడి యుండవలసియుంటుంది (గలతీయులకు 3:24, 25; 5:3). హెబ్రీయులకు వ్రాసిన పుస్తకము క్రొత్త నిబంధన శ్రేష్ఠతను చూపిస్తుంది (హెబ్రీయులకు 7:19, 22 చూడు).

### క్షమాపణ మరియు బలులు

ధర్మశాస్త్రము అనేక బలుల అవసరతను కల్గియుంది (లేవీయకాండములో వివరించబడినట్టుగా) కానీ ఆ బలులు పాపములను తీసివేయలేకపోయెను (హెబ్రీయులకు 10:4). నిజమైన క్షమాపణ యేసు మరణము ద్వారా వచ్చును (1 పేతురు 2:24). యేసునందు విధేయులగుట ద్వారా రక్షణను పొందెదము (హెబ్రీయులకు 5:9) ఒకడు సువార్తను నమ్మితే పశ్చాత్తాపపడతాడు, క్రీస్తునందు విశ్వాసముంచినప్పుడు బాప్తిస్మము పొందుతాడు (మార్కు 16:15, 16; అపొస్తలుల కార్యములు 2:38; రోమీయులకు 10:10) మరియు వెలుగులో నడుస్తూ ఉంటాడు (1 యోహాను 1:7-9). మంచి పనులు, జిహ్వాఫలములు క్రైస్తవుల బలులైయుండాలి (హెబ్రీయులకు 13:15, 16).

### ఉత్సవములు, పండుగలు మరియు సబ్బాతు

ఇశ్రాయేలీయులు పండగ దినములు ఆచరించుట ధర్మశాస్త్రానుసారమైనది (సంఖ్యాకాండము 28:16-25; ద్వితీయోపదేశకాండము 16:16; 2 దినవృత్తాంతములు 8:13). క్రైస్తవులకు ప్రభువు దినమే ప్రత్యేకమైన దినము (ప్రకటన 1:10 చూడు). క్రొత్త నిబంధనలో ఈ ప్రత్యేకమైన ఆరాధనా దినము యేసును గౌరవించుటకు మనకున్నది. "ప్రభువు దినము" అను పదము తొలి సంఘం ఆది వారవమును, వారములో మొదటి దినమును తెలుపుతున్నాయి (అపొస్తలుల కార్యములు 20:7; 1 కొరింథీయులకు 16:2), ఆ దినమున ప్రభువు రాత్రి భోజనమును ఆచరించుట ద్వారా యేసును జ్ఞాపకము చేసికొనుటకు సంఘం కూడుకొనెను.

**ఆరాధించు స్థలము**

ఇశ్రాయేలీయులు యెరూషలేమునకు వెళ్ళి ఆరాధించవలెనని దేవుడు ఎదురు చూచాడు (కోరాడు). క్రైస్తవుల ఆరాధన ఒక ప్రత్యేక ప్రాంతానికి (ప్రదేశమునకు) పరిమితి చేయలేదు. ఆరాధన స్థలము మార్చబడుతుందని, ఒక ప్రాంతము (ప్రదేశమునకు) ఎంతో కాలం పరిమితి చేయబడదని యేసు బోధించెను (యోహాను 4:21-24).

**ఇచ్చుట**

ధర్మశాస్త్రము క్రింద దశమ భాగము, మన ఇష్టము కాదు కానీ ప్రతి మూడు సంవత్సరములకు దానిని పన్నుగా చెల్లించాలి (ద్వితీయోపదేశకాండము 14:28, 29; 26:12). క్రైస్తవులకు దశమ భాగము ఎక్కడ ఆజ్ఞాపించబడలేదు. వారు వర్ధిల్లిన కొలది మనస్సులో ఉద్దేశించిన ప్రకారము సంఘ సభ్యులు వారంలో మొదటి దినమున (ఆదివారం) ఇవ్వాలి (1 కొరింథీయులకు 16:2; 2 కొరింథీయులకు 9:7).

**యాజకత్వము**

ఇశ్రాయేలీయులు అహరోను సంతతికి చెందిన లేవీ గోత్రికులైన యాజకుల ద్వారా దేవుని సమీపించాలి (నిర్గమకాండము 28:41; 29:9). ఈ రోజు మన ఒకే మధ్యవర్తియైన యేసు ద్వారా క్రైస్తవులు దేవుని సమీపించాలి (1 తిమోతి 2:5). ఇప్పుడు క్రైస్తవులందరు, స్త్రీ పురుషులు ఇద్దరూ యాజకులైయున్నారు (1 పేతురు 2:5, 9; ప్రకటన 1:6; 5:10).

క్రొత్త నిబంధన క్రింద క్రైస్తవులు "ఏర్పరచబడిన వంశము, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు" (1 పేతురు 2:9).